విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం 1 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం




**మన వార్త** కుటుంబ డిజిటల్ కార్డు లపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అక్టోబరు 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని అన్నారు. కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే సర్వేలో భాగంగా ఆ కుటుంబం ఫొటో తీయాలని చెప్పారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధారించాలని అన్నారు. కొత్త సభ్యులను జతచేసి.. చనిపోయిన వారిని తొలగించాలని సూచించారు. మరోవైపు.. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై కసరత్తు వేగవంతమైంది. ఇదే కార్డు అటు రేషను అవసరాలతో పాటు ఆరోగ్యం, సంక్షేమ పథకాలకు కూడా వర్తిస్తుందని సీఎం రేవంత్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ కార్డులపై కుటుంబ యజమానిగా మహిళ పేరునే పెట్టాలనే నిర్ణయం జరిగింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పట్టణ, మరో గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని పైలట్ ప్రాజెక్టుగా అక్టోబరు 3 నుంచి కుటుంబాలను నిర్ధారించడానికి ఇంటింటి సర్వే చేసి వివరాలను సేకరించాలని స్పష్టం చేశారు. పూర్తిగా గ్రామీణ స్వభావంతో కూడిన నియోజకవర్గాల్లో రెండు గ్రామాలను ఎంపిక చేసుకోవాలని సూచించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీవో, పట్టణ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జి వద్ద హైటెన్షన్
# మాజీ ఎమ్మెల్యే అరెస్ట్



**మన వార్త** హన్మకొండ నయీంనగర్ బ్రిడ్జి వద్ద హైటెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. ముందస్తు జాగ్రత్తగా పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజేసిన చిచ్చుతో నయీంనగర్ బ్రిడ్జి వివాదం రోజురోజుకు ముదురుతోంది. దీనిపై బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఆదివారం బ్రిడ్జి వద్దకు వచ్చి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇవ్వాళ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు బ్రిడ్జి వద్దకు చేరుకొని ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ వివాదంలో పోలీసులు కలగజేసుకొని ఇరు పక్షాలను విడదీశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తీరుపై వినయ్ భాస్కర్ నిరసన తెలుపుతూ.. రహదారిపై బైఠాయించారు. అనంతరం పోలీసులు మాజీ ఎమ్మెల్యే దాస్యంను సైతం అరెస్ట్ చేసి ఆ ప్రాంతం నుంచి తరలించారు. కాగా ఇటీవల కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నయీంనగర్ బ్రిడ్జి ప్రస్తావన తెచ్చారు. బ్రిడ్జి మనం కడితే ఇప్పుడున్న ఎమ్మెల్యే పూలాభిషేకాలు చేయించుకుంటున్నాడని ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. కేటీఆర్ వ్యాఖ్యలకు స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ కేటీఆర్ నిజమైన పొలిటీషియన్ అయితే ఆదివారం నయీంనగర్ బ్రిడ్జి వద్దకు బహిరంగ చర్చకు రావాలని, తాను ఆధారాలతో సహా వస్తానని సవాల్ విసిరారు.

## హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు అసంతృప్తి..




**మన వార్త** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్‌లో హైడ్రా కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కూల్చివేతలపై సంతోషంగా లేమని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కూల్చివేతలు ఇలాగే కొనసాగిస్తే జీవో 99పై స్టే విధించాల్సి వస్తుందని హైకోర్టు హెచ్చరించింది. పొలిటికల్ బాసులను సంతృప్తిపరిచేందుకు కూల్చివేతలు చేపట్టొద్దని, కూల్చివేతల్లో ప్రతి దశలో ఉల్లంఘనలు ఉన్నాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. హైడ్రా కూల్చివేతలు తప్ప ఏం చేయట్లేదని చెప్పింది. హైడ్రా తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విచారణకు వర్చువల్?గా హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్?కు హైకోర్టు సూటిగా కొన్ని ప్రశ్నలు సంధించింది.. అవేంటంటే..గతంలో అన్ని పర్మిషన్లు ఇచ్చిన కలెక్టర్లు, ఆర్డీవోలు, ఎంఆర్ఓలపై క్రిమినల్ కేసులు ఫైల్ చేశారా..?,ఆదివారం రోజు ఫ్యామిలీతో గడపకుండా ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏంటి..?,ఆదివారం రోజు వచ్చి అంత హడావిడిగా కూల్చివేతలు చేపట్టాల్సిన అవసరం ఏముంది..?,హైడ్రా చేసే కూల్చివేతలతో హైకోర్టు సంతోషంగా లేదు,కోర్టు ఆదేశాలు ఉన్న తర్వాత,ఆదివారం రోజు కూల్చివేతలు ఎలా చేపడతారు..?,వీకెండ్స్ ,రాత్రి పూట కూల్చివేతలు చేయొద్దు అని కోర్టు ఆదేశాలు ఉన్నాయి, వాటిని ఎందుక పట్టించుకోలేదు..?, ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారో కనీసం విచారణ ఎందుకు చెయ్యడం లేదు..?,2500 లేక్స్ ఉంటే,ఇప్పటి వరకు ఎన్ని లేక్స్ కు ఎఫ్ టీ ఎల్ ఫిక్స్ చేశారు అని రంగనాథ్?కు కోర్టు ప్రశ్న,స్థానిక ఎమ్మార్వో కూల్చివేతకు అవసరమైన సామగ్రిని అడిగితే, తాము ఇచ్చామని అమీన్?పూర్ కూల్చివేతలపై రంగనాథ్ వివరణ ఇచ్చారు.

## చిన్నారిని బలి తీసుకున్న స్కూల్ బస్




**మన వార్త** బిడ్డను బాగా చదివించాలి.. ఆమె కోరిందల్లా ఇవ్వాలని ఎన్నో కలలు కన్నారు తల్లిదండ్రులు. ఉన్నత స్థాయిలో చూడాలనుకున్నారు. అందుకోసమే తండ్రి పరాయి దేశానికి వెళ్లి పనులు చేస్తూ కుటుంబానికి దూరమయ్యాడు. బుడి బుడి అడుగులతో, బుజ్జి బుజ్జి మాటలతో తమ ఇంట్లో ఆనందాన్ని నింపేస్తోంది కూతురు మనోజ్ఞ (3). పాపకు మూడేళ్లు రావడంతో ఇటీవల చిన్నారిని నర్సరీలో చేర్పించింది తల్లి. రోజు బడికి వెళ్లి.. నేర్చుకున్న పాటలు, పాఠాలు చెబుతుంటే మురిసిపోయింది. దూరాన ఉన్న భర్తకు చెప్పి పొంగిపోయింది. రోజూలానే ఈ రోజు కూడా పొద్దున్నే ఎగురుకుంటూ, గెంతులేసుకుంటూ బడికి వెళ్లింది మనోజ్ఞ. సాయంత్రం ఇంటికి వస్తుంది అని ఎదురు చూస్తున్న తల్లికి ఆమె చావు కబురు చేరింది. బస్సు కింద పడి పాప చనిపోయిందన్న వార్త తెలిసి ఒక్కసారిగా షాక్‌కు గురైంది. వెంటనే పాప చదువుతున్న స్కూల్ వెళ్లగా.. రక్తంలో తడిసిన పాపను చూసి కన్నీరుమున్నీరు అయ్యింది. ఆమె ఆవేదన, ఆక్రందన చూసి కంటతడి పెట్టుకున్నారు బంధువులు. ఓ స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా.. ముక్కుపచ్చలారని ఓ చిన్నారి మనోజ్ఞ ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది. ఓ ప్రైవేట్ పాఠశాల స్కూల్ బస్సు కింద పడి నర్సరీ చదువుతున్న పాప చనిపోయింది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో చోటుచేసుకుంది. నామాపూర్‌కి చెందిన భూమయ్య, వెంకటవ్వల కూతురు మనోజ్ఞ ముస్తాబాద్‌లోని మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నర్సరీ చదువుతుంది. భూమయ్య ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి వర్క్ చేస్తున్నాడు. తల్లి వ్యవసాయ కూలీ. రోజులానే కూతుర్ని రెడీ చేసి.. స్కూల్ బస్సు ఎక్కించింది తల్లి వెంకటవ్వ. తన పనిలో పడిపోయింది.. కానీ ఆమె కూతురు చనిపోయిందంటూ వార్త చేరింది. స్కూల్ వద్దకు వెళ్లి చూడగా.. చక్రాల కింద పడి చనిపోయిన కూతురు మనోజ్ఞ చూసి ఒక్కసారిగా కూలబడిపోయింది. బస్సు దిగిన తర్వాత పాపను చూడని డ్రైవర్.. చిన్నారి మీద నుండి వాహనాన్ని పోనిచ్చాడు. మనోజ్ఞ తలపై నుంచి బస్ టైర్ వెళ్లడంతో అక్కడిక్కడే చనిపోయింది. కూతురిపై ఎన్నో ఆశలతో బతుకుతున్న తండ్రికి ఏమీ చెప్పాలంటూ గుండెలవిసేలా రోదించింది. సాయంత్రం ఇంటికి వస్తావనుకుంటే.. ఇలా కనిపిస్తావనుకోలేదు అంటూ ఏడుస్తోంది. నాన్నకు ఏమని చెప్పాలమ్మా అంటూ కన్నీరు కారుస్తుంటే.. ఆమె ఆవేదన చూసి ఓదార్చడం బంధువులు, స్థానికుల తరం కావడం లేదు. కాగా, స్కూల్ మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యం వల్ల పాఠశాల బస్సు కింద పడి చనిపోయిందని బాలిక కుటుంబ సభ్యులు ఆరోపిస్తారు. న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. పోలీసులకు ఈ ఘటనపై ఫిర్యాదు అందింది. ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనను విరమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. భర్తను ఉపాధి పేరుతో దూరం చేస్తే.. బిడ్డను శాశ్వతంగా దూరమై ఆ తల్లికి కడుపుకోత మిగుల్చింది. బాధ్యతారాహిత్యంగా వాహనాన్నినడిపి.. మూడేళ్ల చిన్నారిని పొట్టనబెట్టుకున్నాడు డ్రైవర్.

## బస్సు టైర్ పేలి.. జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...




**మన వార్త** బెంగళూరు నుంచి వరంగల్ వైపు వస్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. జనగామ జిల్లా యశ్వంతపూర్,- నిడిగొండ మధ్య జాతీయ రహదారిపై ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి పల్టీ కొట్టింది. రన్నింగ్‌లో ఉన్న బస్సు టైరు పేలడంతో స్పీడ్ లో ఉన్న బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ యాక్సిడెంట్ లో దాదాపు 20 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. పలువురు పరిస్థితి విషమంగా ఉంది. గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. నేషనల్ హైవే కావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి వరంగల్ కు వస్తున్న క్రమంలో ప్రమాదానికి గురైంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## రేపటినుండి డీఎస్సీ సెలెక్ట్ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన




**మన వార్త** ఉమ్మడి పాలమూరు జిల్లాలో 2024 డిఎస్సి నియామక ప్రక్రియలో భాగంగా రాత పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని అక్టోబర్ 1 నుండి ఐదవ తేదీ వరకు పూర్తి చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఆగమేఘాలపై ఏర్పాట్లు చేస్తున్నారు. రాత పరీక్షలకు సంబంధించిన ఫలితాలు సోమవారం విడుదల చేసిన ప్రక్రియను కొత్త ఉపాధ్యాయుల నియామకాలను దసరా లోపు పూర్తి చేయాలి అనే ఉద్దేశంతో సర్టిఫికెట్ల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి మొత్తం 243 పోస్టులకు గాను 729 మందిని రాత పరీక్షలో మార్కుల ఆధారంగా సర్టిఫికెట్ల పరిశీలనకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని డైట్ కళాశాల లో నిర్వహించనున్నారు. ఇందుకుగాను మొత్తం 12 టీంలను ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లాలో 279 పోస్టులకు గాను 837 మంది అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించారు. వీరందరికీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో సర్టిఫికెట్ల పరిశీలన చేస్తారు. జోగులంబ గద్వాల జిల్లాలో 172 పోస్టులకు గాను 516 మంది అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో సర్టిఫికెట్లను పరిశీలిస్తారు. వనపర్తి జిల్లాలోని మొత్తం 152 పోస్టులకు 456 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పరిశీలిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లాకు సంబంధించిన 285 పోస్టులకు గాను 885 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పరిశీలిస్తారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్న ఈ సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు తమ దరఖాస్తు పత్రం తో పాటు, గెజిటెడ్ ఆఫీసర్ ధ్రువీకరణతో రెండు సెట్ల జిరాక్స్ పత్రాలు, ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని డీఈవోలు రవీందర్, గోవిందరాజులు వేరు వేరు ప్రకటనలో తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు గుర్తించి పోరాటాలకు సిద్ధం కావాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 30 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా ప్రారంభమైన లక్ష్మీదేవిపల్లి శాఖ మహాసభలు.క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.మహాసభలో కనకయ్య మాట్లాడుతూ లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి పంచాయతీ అభివృద్ధి కొరకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి మహాసభ నాంది కావాలని, ప్రజా పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను మమేకం చేసి పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ అర్హులకు అందేలా పార్టీ కార్యకర్తలు జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ నాయకులు జ్యోదిరాం కుమారి సన్మక్ సునీల్ డి ఈరు మొతి తదితరులు పాల్గొన్నారు.

## కానిపర్తి గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించిన ప్రభుత్వ డాక్టర్లు




**కమలాపూర్ సెప్టెంబర్ 30(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధి లోని కానీపర్తి గ్రామంలో డి ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ లతా దేవి ఆదేశాల మేరకు ప్రస్తుత సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని కమలాపూర్ పిహెచ్ఎస్ పరిధిలో ని కనుపర్తి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కానీపర్తి లో పల్లె దావఖనా డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ చికెన్ గున్యా ,మలేరియా, దోమ కాటు ,వలన వచ్చే రోగాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాటికి తగ్గట్టుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే డ్రైడే కార్యక్రమం, నిర్వహిస్తూ ఆయిల్ బాల్స్, డెమో పాస్ స్ప్రే, ఫాగింగ్, చేస్తూ వర్షం నీరు నిలవకుండా, అంటీ లార్వా దోమల, నివారణకై తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. 74 మంది ప్రజలకు పరీక్షించి వారికి రోగ నిర్ధారణ అయిన తర్వాత వారికి కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేసామని , అందులో 12 మందికి జ్వరము ఉన్నట్లు గుర్తించి వారికి టెస్టులు నిర్వహించగా నెగిటివ్ వచ్చిందని అది నార్మల్ చివరగా గుర్తించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిపర్తి పల్లె డాక్టర్ అరుణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ,రాము ,ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు రజిత, కావ్య,రాణి, సంధ్య, కోమల, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## కుల వివక్ష రూపుమాపలేదు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 30 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
ఇంకా గ్రామంలో కుల వివక్షత రూపుమాపలేదని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్ అనారు.శంకరపట్నం మండలం మెట్పల్లి గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది.ఈ సమావేశంలో అధికారుల ముందు ప్రజలు సమస్యను ఏకరువు పెట్టారు.జాతరలో విధులు నిర్వహిస్తుంటే మెట్పల్లి గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి కుల వివక్షత చూపించారని అధికారుల ముందు ఓ ఆశా కార్యకర్త బోరున విలపించింది. చెరువుల కింద ఉన్న ప్రభుత్వ భూములను దళితులకు పట్టాలివ్వాలని తహాసిల్దార్ ను వేడుకున్నారు. కొడుకులు ఆదరించడం లేదని ఒక వృద్ధురాలు తహసిల్దార్ కు వివరించారు.అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాస్కర్,ఎంఈవో లక్ష్మీనారాయణ, సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి, ఏఎస్ఐ సుధాకర్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎలకపల్లి సుధీర్,మాజీ సర్పంచులు కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య,బొజ్జ రవి, నాయకులు రంజిత్,ఎలకపల్లి మధు,దేవునూరి మల్లేష్, కొండ్ర శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన వారోత్సవాలకు జడ్జిగా చంటి

**గజ్వేల్ సెప్టెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట విపంచిలో జరిగే కళా ఉత్సవ పోటీలకు న్యాయ నిర్ణేతగా రాష్ట్రస్థాయి యూత్ అవార్డు గ్రహీత ప్రముఖ డాన్స్ మాస్టర్ మరియు యాంకర్ చంటిని నియమించినట్లు యువజన సర్వీసుల శాఖ కోఆర్డినేటర్ వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారని తెలియజేశారు.ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంత జానపదాన్ని భారతదేశానికి అందించే కళాకారులను తయారు చేయాలని అనేకమంది యువ ఉత్సవ కళాకారులు ఉన్నారని వారి ప్రతిభను చాటి చెప్పుకోవటానికి ఇలాంటి వేదికలు చాలా అవసరమని కళాకారులు ప్రతిభను ఈ పోటీలలో పాల్గొని కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మీరు ప్రతిభను ఘనపరచడానికి చక్కటి అవకాశం అని కళాకారులకు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమం సిద్ధిపేట విపంచి ఆడిటోరియంలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభం అవుతున్నవి కాబట్టి ఇట్టి కార్యక్రమంలో జానపద నృత్యం భరతనాట్యం మరియుపాటలు తదితరాంశాల్లో పోటీలు ఉంటావని యువతి యువకులు పాల్గొని ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుచుకోగలరని తెలియజేశారు ఇక్కడ గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలియజేశారుఈ సందర్భంగా ఇట్టి అవకాశం కల్పించిన యువజన సర్వీసుల శాఖ కోఆర్డినేటర్ వెంకటేశం కి ప్రత్యేక కృతజ్ఞతలు చంటి తెలియజేశారు.

## స్కూల్ బస్ టైర్ కింద పడి చిన్నారి తల చిద్రం



**ముస్తాబాద్ మండల కేంద్రంలో స్కూల్ బస్ కిందపడి నర్సరీ చదువుతున్న మనోజ్ఞ..**
**ముస్తాబాద్ సెప్టెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నర్సరీ చదువుతున్న సల్కం మనోజ్ఞ (3) అనే బాలిక.నమాపూర్ గ్రామానికి చెందిన సల్కం భూమయ్య- వెంకటవ్వ కూతురు మనోజ్ఞ.బస్ టైర్ పాప తలపై నుండి వెళ్లడంతో అక్కడిక్కడే మృతి.కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తల్లి.బాలిక తల్లి ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయ పనులు చేస్తూ ఉండగా ఉపాధి నిమిత్తం తండ్రి గల్ఫ్ లో ఉన్నాడు.స్కూల్ వద్దకుచేరుకున్నకుటుంబసభ్యులు.అంబులెన్స్ లో పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు.స్కూల్ ఆవరణలో పోలీసులతో వాగ్వాదం చేస్తున్న కుటుంబ సభ్యులు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## సహకార సంగం అభివృద్ధికి రైతులు డిపాజిట్ చేయాలి



**–చైర్మన్ మధుకర్ రెడ్డి**
**శంకరపట్నం,సెప్టెంబర్ 30 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
సహకార సంఘం అభివృద్ధికి రైతులు డిపాజిట్లు చేయాలని తాడికల్ సహకార సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి కోరారు. శంకరపట్నం మండలం తాడికల్ సహకర సంఘం సమావేశం సోమవారం సహకార సంఘం చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సంఘం యొక్క ఆర్థిక లావాదేవీలను సీఈవో వీరస్వామి చదివి వినిపించారు.సహకార సంఘం సభ్యులకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించి ఇబ్బందులు తొలగిస్తున్నామని పేర్కొన్నారు.సహకార సంఘంలో రుణాలు తీసుకున్న రైతులకు రూ..3,79,51,401 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో ప్రభుత్వం రుణమాఫీ డబ్బులు వేసిందని తెలిపారు. రైతుల అభివృద్ధికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ధాన్యంలో మిల్లర్లు కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సంఘం చైర్మన్ మధుకర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించాలని రైతులకు చైర్మన్ మధుకర్ రెడ్డి సూచించారు.కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సంఘం పరిధిలో పెట్రోల్ పంపు నిర్మాణానికి స్థలం కొనుగోలుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.రైతులు డ్రాగన్ ఫ్రూట్స్ లాంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరమణ రెడ్డి,సభ్యులు సమ్మయ్య,దొంగల రాములు, సత్యనారాయణ రావు,మాచర్ల పద్మ, జూల శ్రీనివాస్,తాండ్ర స్వరూప,మేడిశెట్టి శ్రీనివాస్, వెంగల ప్రవీణ్,భాకారపు రవి, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మినీ వాటర్ స్కీం భూమి పూజ చేసిన వార్డు కౌన్సిలర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 30( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం మున్సిపాలిటీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాశనా సభ సభ్యులు గౌరవ శ్రీ కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి సాబీర్ ఫాషా సూచనల మేరకు, కౌన్సిలర్ విజయ్ మరియు పల్నాటి ప్రశాంత్ గట్టి ప్రయత్నం వలన ఎమ్మెల్యే కోట నుండి 1వ వార్డ్ లో మినీ వాటర్ స్కీమ్ కింద ఎలక్ట్రిక్ బోర్ కి భూమి పూజ చేయడం జరిగింది, ఈ కారిక్రమామ్ లో ముఖ్య అతిధులుగా 1స్ట్ వార్డ్ కౌన్సిలర్ విజయ్ , 25 వ వార్డ్ కౌన్సిలర్ ఇసుబ్ సాహెరా బేగం , కోఆప్షన్ సభ్యులు ఎండ్ యాకుబ్ పాల్గొన్నారు సిపిఐ నాయకులు పల్నాటి ప్రశాంత్, పల్నాటి శ్రీ వీణా రాణి, నట్టే వీరయ్య, పసునూటి రమేష్, ఇంజాపూరి రాజేశ్వర్ రావు, పుల్లూరి కుమార్, గుంపుల మహేష్, ఈడూపుగంటి శ్రీనివాస్, శ్రీరాముల లింగయ్య, తిరుపతి, కనుకుంట్ల రాజమౌగిలి ఎరుకల రామారావు, గుంపుల సురేష్, సత్యనారాయణ పాసి గార్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థుల అభ్యున్నతికి దాతల సహకారం అవసరం



**గజ్వేల్ సెప్టెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు దాతల సహకారం అవసరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని క్యాసారం ప్రభుత్వ పాఠశాలలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కౌన్సిలర్ వంటేరు గోపాల్ రెడ్డిలతో కలిసి దాత కప్ప భాస్కర్ సహకారంతో 50 మంది విద్యార్థులకు దుస్తులు, స్టడీ మెటీరియల్ అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో సామాజిక స్పృహ అవసరమని, తోటి వారికి చేతనైనంత సహాయం చేస్తే భగవంతుని ఆశీస్సులు మనపై అన్ని రకాలుగా ఉంటాయని స్పష్టం చేశారు. అంతేగాకుండా క్యాసారం పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ప్రధానోపాధ్యాయులు రవీందర్రావును కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా పెద్దపీట వేస్తుండగా, విద్యతోనే పేద వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గురుకుల తరహాలో విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, నాయకులు సురేష్, అంజద్, క్యాసారం బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కమలాపూర్ సెప్టెంబర్30 (మనవార్త ప్రతినిది కళ్యాణ్)**
కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో పుల్ల ఫ్యామిలీస్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయినట్టు నిర్వాహకులు తెలియజేయడం జరిగింది . ఈ ఉచిత వైద్య శిబిరానికి దాదాపుగా 900 పైచిలుకు మంది హాజరై వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది. ఏకశిలా హాస్పిటల్స్, మాక్స్ కేర్ హాస్పిటల్, భద్రకాళి డెంటల్ హాస్పిటల్, ప్రముఖ వైద్యులు మరియు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ సంధ్యారాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ , కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, పల్మనాలజిస్ట్ డాక్టర్ అభిజాన్ ఆర్థోపెడిక్ డాక్టర్ రణధీర్ కుమార్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అశోక్ కుమార్, డెంటల్ డాక్టర్స్ జన్ను మార్టిన్ ,పొన్నం శ్రీనివాస్ పుల్ల కల్పిత లు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబరాబాద్ ఎస్ఒటీ 2 డిప్యూటీ కమిషనర్ అడిషనల్ ఎస్పి పుల్ల శోభన్ కుమార్ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పుల్ల సంజీవరావు, స్థానిక ఎంపీడీవో బాబు, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ ,డాక్టర్ పుల్లా శ్రీనివాస్ లాంటి ప్రముఖులు విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలు బిపి షుగర్ ఎముకలు , గుండె టుడి ఎకో, లాంటి వైద్య పరీక్షలు చేసుకొని వాటికి సంబంధించిన మందులు తీసుకోవడం జరిగింది ఈ క్యాంపు తమకు ఎంతగానో ఉపయోగపడిందని క్యాంపు వినియోగించుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు పుల్ల కొమురయ్య ,పుల్ల రామస్వామి, పుల్ల శ్రీనివాస్ పుల్లా శంకర్, పుల్ల శోభన్ బాబు ,పుల్ల వినోద్ కుమార్ పుల్ల రాజు ,పుల్ల ఐలయ్య పుల్ల పున్నం చందర్ ,పుల్ల కుమార్ ,పుల్ల నవీన్, పుల్ల శాంతికుమార్ ,పుల్ల రాజేష్ పుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ షా జాతర ఉత్సవాలు

**జహీరాబాద్, సెప్టెంబర్ 30 ( మన వార్త):** హజ్రత్ సూఫీ అల్ హజ్ మహమ్మద్ అబ్దుల్ ఖదీర్ షా కమలియా శిలాని ఛిస్తి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాతర నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. తేదీ 27 రబీ-ఉల్-అవ్వల్ 1446 హిజ్రీ,1 అక్టోబర్ 2024 మంగళవారం నాడు డాక్టర్ ముహమ్మద్ ముజీబోద్దీన్ షా కమ్లియా సిలానీ చిస్తీ మరియు ఖాద్రీ వారసులు అనాదిగా వస్తున్న ఆచార వ్యవహారాల ప్రకారం ఈ జాతరను కొన సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈద్గా గడి రోడ్డులో ఉన్న ఖాన్ ఖదిరియా జహీరాబాద్ లో మంగళవారం మధ్యాహ్నం నమాజ్ ప్రార్థన తర్వాత దర్గా ప్రాంతాన్ని అలంకరించి, బాద్ నమాజ్ ( సాయంత్రం ప్రార్థన) తర్వాత ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. రాత్రి 8 గంటల నమాజ్ తర్వాత పూజా, ప్రార్గన, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు. సోఫీ షేఖ్ మహమ్మద్ హాజీ అలీషా ఖమిలియా శైలాని చిస్తీ ఓ ఖదిరీ ఆధ్వర్యంలో ఇషా తర్వాత రాత్రి 10 గంటల నుండి ఖవ్వాలి ఉంటుందన్నారు. బుధవారం ఉదయం ఖురాన్ పఠనం పూర్తి చేసి దర్గా పై పుష్పాలు అలంకరించడంతో జాతర ఉత్సవాలు ముగించబడుతాయాన్నారు. ఇట్టి జాతర ఉత్సవాల్లో బంధువులు, మిత్రులు, సాధువులు, భక్తులు అందరూ హాజరు కావాలని కోరారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



**–బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

**వేములవాడ సెప్టెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాష్ట్రవ్యాప్తంగా అడ్వకేట్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, టెన్యూర్ పిపి నియామకం, 41(ఎ) సిఆర్పిసి, 35 బిఎన్ఎస్ఎస్, సిఆర్పిసి అమెండ్మెంట్ల దితర అంశాలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, కేశన్న గారి గోపికృష్ణ, కిషోర్ రావు, రేగుల దేవేందర్, నక్క దివాకర్, జంగం అంజయ్య, పర్లపెల్లి అంజయ్య, గడ్డం సత్యనారాయణరెడ్డి, సంటి సుజీవన్, పారువెల్ల శ్రీనివాస్, పంపరి శంకరయ్య, నేదూరి అభిలాష్ జెట్టి శేఖర్ గుజ్జె మనోహర్, రేగుల రాజ్ కుమార్, బొజ్జ నరేష్, మారుమొకం అనిల్ కుమార్, కనికరపు శ్రీనివాస్, దొబ్బల ప్రవీణ్, మహేష్.మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, నయీమా నాసారి ఉన్నారు.

## యువకుడి వెన్నుపూస సర్జరీకి మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**–10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత**

**వేములవాడ సెప్టెంబర్ 30 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చింతం జ్ఞానేశ్వర్ అనే యువకుడికి వెన్నుపూస సర్జరీ కోసం సోషల్ మీడియా వేదికగా విరాళాలకోసం చందుర్తి జనతా గ్యారేజ్ అజ్జుబాయ్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాన్ని తెలుసుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు దాతలు తమ గొప్ప మనసును మానవత్వాన్ని చాటుకొని అప్పటికప్పుడు 10 వేల రూపాయలు ఆదివారం రోజున బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందని, దాతలు ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్టు చేయగా భాదితుని కష్టం వారి కష్టంగా భావించి విరాళాలు అందిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్టు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



**–జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.....**

**సిరిసిల్ల, సెప్టెంబర్ 30, ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. రెవెన్యూ శాఖకు , సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి , డీపీఓకు , ఉపాధి కల్పన కార్యాలయానికి 5, జిల్లా సంక్షేమ శాఖ కు రెండు, తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయానికి , గంభీరావుపేట ఎంపీడీవో కార్యాలయానికి , ముస్తాబాద్ ఎంపీడీవో కార్యాలయానికి , ఇల్లంతకుంట ఎంపీడీవో కార్యాలయానికి 2, డి ఆర్ డి ఓకు ఆరు,ఆర్ అండ్ బీ, వ్యవసాయ శాఖకు మూడు, ఎక్సైజ్ శాఖకు, పౌర సరఫరాల శాఖ మూడు, నీటిపారుదల శాఖ, విద్యాశాఖ, ఎస్పీ ఆఫీసుకు రెండు చొప్పున, ఎల్ డి ఎం, ఎస్ డి సి, డి ఎం హెచ్ ఓ, డి ఎస్ సి డి ఓ, సర్వే, ట్రెజరీ, సెస్, డీపీ ఆర్ ఓ కార్యాలయాలకు ఒకటి చొప్పున వచ్చాయి.మొత్తం 102 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ టేబుల్స్, క్రీడా సామాగ్రి అందజేత




**గజ్వేల్ సెప్టెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సోమవారం కాంగ్రెస్ నాయకులు లస్కరి సత్తయ్య కంప్యూటర్ టేబుల్స్, మరియు వెల్దండి బాల్ రెడ్డి క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్,పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యంతో కూడుకున్న చదువు ఉంటుందని, ఇక్కడ విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్య అభ్యసించి చాలా అనుభవంతో ఉంటారని అన్నారు, జడ్పీహెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పాఠశాలకు కంప్యూటర్ టేబుల్స్ మరియు క్రీడా సామాగ్రి అందజేసిన లస్కరి సత్తయ్య, వెల్దండి బాల్ రెడ్డి అభినందనీయులు అని, అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీమోద్దీన్ చక్కటి విద్యా బోధన అందించి జిల్లాలో మొదటి స్థానంలో జడ్పీహెచ్ఎస్ ఆర్ ఎన్ ఆర్ కాలనీ పాఠశాల నిలబడే విధంగా చూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దండి నర్సింహా రెడ్డి, చెప్యాల రాజశేఖర్ రెడ్డి, కూరాకుల రమేష్, ఎక్కలదేవి ప్రమోద్, వెల్దండి పాపి రెడ్డి, శివా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాపూర్ గోశాల నందు రెండో విడత కోడెల పంపిణీ....



**వేములవాడ సెప్టెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ గోశాల నందు రెండో విడత కోడెల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు కోడెలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.గోపూజ అనంతరం రైతులకు ఉచిత కోడెల పంపిణి చేసిన ప్రభుత్వ విప్ కామెంట్స్దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు ప్రత్యేక అనుబంధంతో ఎక్కడెక్కడ నుంచో వేములవాడకు వచ్చి తమ ఆకాంక్షలు తీరాలని రాజన్నకు కోడె కడతారు..ప్రతి నిత్యం భక్తుల కోలాహలంతో స్వామి,అమ్మ వార్ల దర్శనం తో పాటు కోడె మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది.దేశంలో ఎక్కడ లేని విధంగా కోడె మొక్కులు చెల్లించే ఆచారం వేములవాడ రాజన్న అలయంలో ఉంది.అర్హులైన పేద రైతులకు రెండో విడిత పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరువతో అర్హులైన పేద రైతులకు కోడెలను అందిస్తున్నాం.గతంలో నేను దేవస్థాన ఛైర్మెన్ గా ఉన్నా సమయంలో కోడెలను పంపిణీ చేసాం.గత మూడు నెలల క్రితం సుమారు 1600 పై చిలుకు కోడెలను పంపిణీ చేసాం.రాజన్న ప్రసాదంగా కోడెలను భావించాలి.గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలు, ఆవులు ఇతరత్రా పనులకు వినియోగించుకోకుండా అర్హులకు మాత్రమే అందేలా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వారి ద్వారా లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరిగింది.కోడెలను పొందిన రైతులు వీటిని జాగ్రత్తగా దైవ రూపంగా భావించి చూసుకోవాలి, వీటిని ఇతరులకు విక్రయించడానికి వీలు లేదని, సొంత వ్యవసాయానికి మాత్రమే వినియోగించుకోవాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు.రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసాం.రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయానికి గత బడ్జెట్ లో 50 కోట్లు కేటాయించింది.అర్హులైన రైతులకు ఉచితంగా కోడల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది..

## పాలమూరు రూరల్ మండల బీజేవైఎం నూతన కమిటీ ఎన్నిక




**–కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**–బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నవీన్ రెడ్డి**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ .30. (మన వార్త ప్రతినిధి):**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పాలమూరు రూరల్ మండలం నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, రూరల్ మండల అధ్యక్షులు రాజ్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు కమిటీని ప్రకటిస్తూ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా హనుమంతు, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, ఆర్ నరేష్, విష్ణుకుమార్, మల్లేష్ ను నియమించడం జరిగింది. అదేవిధంగా కార్యదర్శులుగా రఘు రాథోడ్ ,రామచందర్ ఆంజనేయులు, నరేష్, రవీందర్ ను, కోశాధికారిగా పి.ఆంజనేయులు, సోషల్ మీడియా కన్వీనర్ గా కే.ఆంజనేయులు ను నియమించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు నవీన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నరేష్ బాబు,జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, టౌన్ అధ్యక్షులు శివ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ సీనియర్ నాయకులు సవారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం




**–చేసిన దేవరద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 30.(మన వార్త ప్రతినిధి)**

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ . విజయేందిర బోయి తో కలసి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి (%+వీ=%) అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...మహిళా సాధికారతతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు, మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.మిల్క్ పార్లర్ల నిర్వహణ బాధ్యతలను తమ ప్రభుత్వం ఐకేపీకి అప్పగించిందన్నారు, అంతేకాక పాఠశాలలను పునరుద్ధరించేందుకు తలపెట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సైతం డ్వాక్రా సంఘాలకే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందని, ఔత్సాహిక మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు శిల్పారామంలో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ సైతం ఏర్పాటు చేశామని, స్కూల్ యూనిఫామ్ లను కుట్టే బాధ్యతలు తదితర అన్ని రంగాల్లో మహిళలకు ప్రోత్సాహం ఇస్తూ, మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక గ్రూపుల ద్వారా రుణాలు తీసుకుని వ్యాపార రంగంలో రాణించాలన్నారు.

## సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి



**–గజ్వేల్ సీఐ బి.సైదా**

**గజ్వేల్ సెప్టెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని గజ్వేల్ సిఐ బి. సైదా అన్నారు.సోమవారం ప్రజ్ఞాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి వివరించారు. షీటీమ్ ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటమన్నారు.చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వెల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుళ్లు రాంచంద్రారెడ్డి, మహేష్,స్కూల్ హెడ్మాస్టర్ అనురాధ,అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ముర్రి పాలే బిడ్డకు ఆరోగ్యం



**–లలిత కుమారి డిడబ్ల్యుఓ**

**జహీరాబాద్, సెప్టెంబర్ 30 ( మన వార్త):**

ముర్రిపాలే బిడ్డకు నిండు ఆరోగ్యమని జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి అన్నారు. ఐసిడియస్ ప్రాజెక్టు జహీరాబాద్ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ మా ప్రోగ్రాం లో ముఖ్య అతిథి గా హాజరైన లలిత కుమారి తల్లి పాలు, బిడ్డ ఆరోగ్యం పై పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టిన 6 నెలల వరకు కేవలం తల్లి పాలు ఇవ్వాలని,1000 రోజుల ప్రాముఖ్యత, ముర్రి పాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. 7నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన, అనుబంధాహారం, వయస్సుకు తగిన బరువు, ఎత్తులు ఎలా ఉండాలో తెలిపారు. కార్యక్రమంలో సీమంతాలు, అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌమ్య, పురపాలకసంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ అధికారి సోయల్, సిడీపీఓ టి అంజమ్మ, సూపర్ వైజర్ లు తులసి, అనితకుమారి, నీరజగ్రెస్, విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, డీఈఓ కిరణ్ కుమార్, బీసీ పోషణ అభియాన్ పవన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, అంగన్ వాడి టీచర్ లు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## నూతన ఎం ఈఓ గంగారం కు డి టీ ,ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం




**గంభీరావుపేట సెప్టెంబర్ 30 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండలానికి నూతనంగా మండల విద్యాధికారిగా ఎం.ఈ.ఓ బాధ్యతలు స్వీకరించిన శ్రీ సంటి గంగారాం గారిని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డి.టి.ఎఫ్) గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. భవిష్యత్తులో మండల విద్యాభివృద్ధికి గంగారాం సార్ కృషి చేయాలని, పాఠశాలలు బలోపేతం కావాలని సభ్యులు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో డి.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎర్ర సత్యనారాయణ గారు మండల ప్రధాన కార్యదర్శి సుందరగిరి షీలా కుమార్ గారు, జిల్లా కౌన్సిలర్లు దోసల మధు, ఎం. దేవేంద్రం, దోసల శ్రీనివాస్, ఎ.మోహన్, సి.ఎచ్ రాజు, ఎస్.బాలరాజు, వి.గంగా మేడం మరియు కే.శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదవి విరమణ పొందిన రెవెన్యూ అధికారికి సన్మానం



**జహీరాబాద్, సెప్టెంబర్ 30 ( మన వార్త):** రెవెన్యూ శాఖలో పదవి విరమణ పొందిన టైపిస్ట్ కౌలాస్ ప్రభాకర్ ను మైనార్టీ నాయకుడు మహమ్మద్ మక్దూం ఆలీ ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ తహశీల్దారు కార్యాలయ సిబ్బంది ప్రభాకర్ వీడ్కోలు సందర్భంగా అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. 38 సంవత్సరాల కాలం నిజాయితీగా విధులు నిర్వహించిన ప్రభాకర్ కు, ఆయన సతీమణి గీతాంజలి కి శాలువా పూల మాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ప్రభాకర్ కుటుంబ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల ఆదరణ పొందుతున్న ఇండోఫీల్ వారి క్యూబికో



**-ఆకు నాణ్యతను పెంపొందిస్తుంది...**

**-సులభంగా కరిగిపోతుంది....**

**(బూర్గంపాడు /మనవార్త, 30, సెప్టెంబర్,24)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల ఉప్పుసాక గ్రామానికి చెందిన పాయం తిరుపతి 10 ఎకరాల్లో ప్రత్తిని సాగు చేస్తున్నాడు.పంటను ఆశించే క్రిమి కీటకాలు, చీడపీడలు అయినటువంటి తెల్లదోమ, పచ్చ దోమ, తామర పురుగు,నల్లి ప్రధాన కీటకాలను అంతం చేసేందుకు ఇండోఫీల్ కంపెనీ వారి క్యూబికో మరియు ఇండో లైజర్ వాడినట్టు తెలిపాడు ఈ మందు పిచికారి చేయటం వలన పైన తెలిపిన క్రిమి కీటకాలను సమర్ధవంతంగా నిర్మూలిస్తుందని రైతు ధీమా వ్యక్తం చేశాడు రైతులువాడవలసిన వారు ఎకరానికి మోతాదు (క్యూబికో 250 గ్రామ్స్, ఇండో లైజర్ 250 ఎం.ఎల్.) గా వాడాలని తోటి రైతులకు సూచిస్తున్నాడు . ఈ యొక్క మందులు పిచికారి చేయదలచిన వారు అన్ని ఫర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ లలో లభిస్తున్నట్లుసమాచారం.ఈ యొక్క మందు పిచికారి చేయడం వల్ల ఎదుగుదలతో పాటు, మెత్తదనం, అధిక కొమ్మలు, పూత,కాతా రావడం జరుగుతుందని తన అనుభవాన్ని తోటిరైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు ఇండో ఫీల్ కంపెనీ కి చెందిన (టి.యం) మధుకర్ , (డి. జి. ఈ) రాకేష్, (డి.జి. ఓ ) బానోత్ సురేష్ లు రైతులతో మాట్లాడుతూ ఇండో ఫీల్ ఉత్పత్తులను వివరించారు. ప్రత్యేకంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చౌక ధరలకు వచ్చే నకిలీ మందులను మరియు బయో రకాలను వాడి మోసపోవద్దని ఈ సందర్భంగా ఇండో ఫీల్ కంపెనీ సిబ్బంది తెలిపారు.

## బతుకమ్మ సంబరాలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,30,(మన వార్త)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ వారు బతుకమ్మ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి శాల్వాతో సత్కరించి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ మహిళలు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు క్వింటల్ బియ్యం సహాయం



**సెప్టెంబర్ 30 మనవార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా పబ్లిక్ సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహేష్ తలకొండపల్లి మండలంలో మాజీ జాతీయ బీసీ కమిషనర్ దళిత సేన తరపున తల్లోజి ఆచారి ఆదేశాల మేరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా పబ్లిక్ సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహేష్ ఆధ్వర్యంలో గత వారం రోజుల కింద పోతుగంటి బాలమణి మీసాల రాములమ్మ చనిపోవడం జరిగింది.జిల్లా కార్యదర్శి శాల మౌని పాండు ప్రసాద్. సహాయంతో వృత్తుల కుటుంబాలకు పోతుగంటి బాలమణి కుటుంబానికి 50 కిలోల బియ్యం మీసాల రాములమ్మ కుటుంబానికి 50 కిలోలో బియ్యం అట్టి కుటుంబాలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా పబ్లిక్ సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహేష్ మాజీ ఉపసర్పంచ్ పోతుగంటి యాదయ్య. పేరుమల యాదయ్య. మీసాల యాదయ్య. శీను. జంగయ్య పెనుమళ్ళ బాబయ్య. పోతుగంటి చిన్న మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అధినేత ఉప్పల వెంకటేష్



**సెప్టెంబర్ 30 మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు పెట్టమల మాల చంద్రమ్మ బాలయ్య (మహేష్ ) ఇంటి నిర్మాణాల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్ పి టి సి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా ఇటుక సిమెంట్ ఇప్పించడం జరిగిందిలి నిరుపేద కుటుంబానికి పెట్టమల మాల చంద్రమ్మ వైఫ్ ఆఫ్/లాస్ట్ బాలయ్య (మహేష్ )ఇంటి నిర్మాణానికి సహకరించిన తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకురాల అశోక్ గౌడ్,కావాలి కృష్ణ, ముకురాల ఆంజనేయులు గౌడ్, నాగేష్ యాదవ్, మహేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధితో చిన్నారి రిషిత మృతి..



**-ఒక్కగానొక్క కూతురు మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం....**

**హుజురాబాద్, సెప్టెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**

కళ్ళ ముందు ఆడి పాడిన ఆ చిన్నారి ఇక లేదు అన్న విషయం కన్నా తల్లితండ్రులతో పాటు కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టది. హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ 30వ వార్డులో నివసిస్తున్న రావుల వెంకటేశ్వర్లు- రజని దంపతులకు ఒక కుమారుడు, ఓ కుమార్తె కలరు. ఏకైక కుమార్తె అయిన రావుల రుషిత 10 సంవత్సరాల వయసులో డెంగ్యూ వ్యాధి బారిన పడి అకాల మరణం చెందింది. అల్లారు ముద్దుగా ఆడిపాడుతున్న ఆ చిన్నారి ఇలా డెంగ్యూ మహమ్మారి బారిన పడి మృతి చెందడం బాధాకరమని బంధుమిత్రులు, వార్డు ప్రజలు, కన్నీటీ పర్యంతమయ్యారు. రిషిత మృతదేహాన్ని చూసి ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టారు. రిషిత తండ్రి రావుల వెంకటేశ్వర్లు హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో ఓ సామిల్ నడుపుతున్నాడు. రిషిత గ్రీన్ సెడ్జ్(విపిఎస్) స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్నది. రిషిత అకాల మరణానికి పాఠశాల యజమాన్యంతో పాటు తోటి విద్యార్థులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. రిషిత మరణం పాఠశాల యజమాన్యాన్ని కలచివేసింది. తమ మిత్రులు బతుకమ్మ ఆటలు పాటలు మరి రెండు రోజుల్లో ఆడుకుందామని చెప్పి ఇంతలోనే పరలోకానికి వెళ్లిపోయిందని మిత్రులు కంటతడి పెట్టుకున్నాం. చిన్నారి మృతి పట్ల ఆ వార్డు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## ఇల్లందకుంట మండల కేంద్రంలో దళిత బంధు బాధితులకు అండగా ఉంటాం




**సెప్టెంబర్ : 30 : ఇల్లందకుంట (మన వార్త ప్రతినిధి)**

సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో దళిత బంధు రెండో విడత రాణి బాధితులకు అండగా ఉంటాం అన్ని ఎమ్మార్పీఎస్ తెలియజేశారు. ఈ విషయాన్ని మందకృష్ణ గారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో దాదాపు 2600 మందికి దళిత బంధు రెండో విడత అందకుండా చేసినటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పాదయాత్ర ద్వారా వారందరినీ తమ గ్రామాలలోని కలుస్తామని త్వరలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఒక నిర్ణయం తీసుకొని కార్యచరణ ప్రకటిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఇంజం వెంకటస్వామి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారం రామచంద్రం మాదిగ, తన పాట ద్వారా మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని వివరిస్తూ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల సాగర్ మాదిగ మాట్లాడుతూ బాధితులకు అండగా ఉండి దళిత బంధు రెండో విడత సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రామంచ రాకేష్, ఇల్లందకుంట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేకల యాదగిరి ,చంద్రన్న, పర్లపెల్లి తిరుపతి మండల అధ్యక్షుడు వీణవంక, మోతే మహేందర్, గుండ్ల గణపతి, నరేష్, సోషల్ మీడియా ఇంచార్జీ గుండ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రవంతి జూనియర్ కళాశాల లో ముందస్తు బతకమ్మ సంబరాలు..



**జమ్మికుంట, సెప్టెంబర్30( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని ప్రవంతి జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు.ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నారు.. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు,ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,కళాశాల డైరెక్టర్లు కొండ విజయ్, రహమాన్ ఖాన్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి విజ్ఞాన హైస్కూల్లో బతుకమ్మ పండగ సంబరాలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,30,(మన వార్త)**

జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్ ఆంజనేయ నగర్ శ్రీ సాయి విజ్ఞాన హై స్కూల్ లో ప్రిన్సిపల్ మమత బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.చిన్నారి బాలికలచే బతుకమ్మ చేయించి బతుకమ్మ పండగ ముఖ్య ఉద్దేశాన్ని చిన్నారులకు వివరించారు. బతుకమ్మ పాటలతో చిన్నారులు టీచర్స్ మరియు తల్లిదండ్రులచే బతుకమ్మ పాటలతో కోలాటాలు వేశారు. చిన్నారులు డీజే కోలాట పాటలతో అలరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ %+% .తిరుపతి రెడ్డి. ప్రిన్సిపల్ మమత.టీచర్స్. చిన్నారి బాలబాలికలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ కి వినతి**

**హసన్ పర్తి సెప్టెంబర్ 30(మనవార్తప్రతినిధి కోడెపాకశ్రీకాంత్):**హసన్ పర్తి మండలం అనంతసాగర్ లో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.కూలీలు జాబ్ కార్డ్ అడిగితే సభ్యంగా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడని తెలిపారు. సామాజిక ఆడిట్ సందర్భంగా ఎలాంటి చాటింపు లేకుండా నామమాత్రంగా గ్రామ సభ నిర్వహించారని తెలిపారు.ఇటీవల చేపట్టిన సామాజిక తనిఖీ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటికీ,ఇప్పటివరకు అతనిపై శాఖ పరంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు.తక్షణమే స్పందించి అవినీతి, ఆరోపణలు ఎదుర్కొంటున్న పీల్డ్ అషిస్టెంటు పై విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో జిల్లా కలెక్టర్ ను కోరారు.

## ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోండి..




**- ప్రిన్సిపల్ లచ్చయ్య.**

**హుజురాబాద్, సెప్టెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో ఆదివారం గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి జలీల్ ఆధ్వర్యంలో జరిగింది.కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు హన్సి పొన్నం వెంకటేశం పర్యవేక్షణలో టెస్టులకు సంబంధించిన విన్యాసాలు జరగగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎల్లో, అరేంజ్, గ్రీన్, బ్లూ బెల్టులను, సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కరాటే మాస్టర్ జలీల్ గత కొంతకాలంగా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థిని, విద్యార్థులకు పెంపొందించడానికి, చదువుతోపాటు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేసుకునే విధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ పోటీలలో విద్యార్థులుగా తయారు చేస్తున్న మాస్టర్ ని అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే దశలో పయనించాలని స్మార్ట్ ఫోన్ అనే మహమ్మారి కి అలవాటు అయి సమయాన్ని వృధా చేసుకోవద్దని పిలుపునిచ్చారు. నిరుపేదలైనటువంటి తల్లిదండ్రుల కలలను సాకారం అయ్యే విధంగా సత్ప్రవర్తనలో కూడిన చదువును చదివి పేదరికాన్ని నిర్మూలించాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.అనంతరం గ్రాండ్ కరాటే మాస్టర్ వెంకటేశం, మాస్టర్ ఎండి జలీల్ ను పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటా కాన్ కరాటే డో ఇండియా అసోసియేషన్ కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, టౌన్ ఎస్సై మహమ్మద్ యూనిస్ అలీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపల్ లచ్చయ్య, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,ముప్పై వ వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్,మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఖాలిద్. హుస్సేన్.ఎం.గోపాల్ రావు,వెంగళరావు న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపల్ బి రాజ్ కుమార్, పాత్రికేయులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్


**వేములవాడ సెప్టెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ తెలంగాణ సచివాలయంలో తన గోడు వెళ్ళదిస్తూ కన్నీరు మున్నీరు అయ్యాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని రోడ్డుమీద నీరసముతో పడిపోయాడు వికలాంగుడు నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు రెక్కడితే దొక్కాడని పరిస్థితి కరోనా టైంలో తన కుటుంబం రోడ్డు పాలు అయింది డిగ్రీ%డ%ఐటీఐ వరకు చదుకున్నాడు 2011 నుండి ఇప్పటి వరకు ఉద్యోగం కోసం కళ్ళు అరిగే వరకు తిరుగుతున్నడు అయినా ఉపయోగం లేదు అని రోడ్డు మీద పాడిపోయాడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ కుటుంబం బాగుటుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ తన కుటుంబం బంగారం అవుతుంది అని దుఃఖంతో తెలంగాణ సచివాలయం ముందు కన్నీరు మున్నీరు ఐ మోర పెట్టుకున్నాడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్ళ ఈ వికలాంగుడిని కుటుంబం బాగుపడుతుంది ఆవేదన వ్యక్తం చేసారు.

## జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు




**శంకరవట్నం, సెప్టెంబర్ 30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు క్రీడా రంగంలో జోనల్ మరియు జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని ప్రిన్సిపల్ వి సరిత అన్నారు. మోడల్ స్కూల్ నందు సీఈసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న పి. అనిల్ కరీంనగర్ జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు జోనల్ స్థాయికి ఎంపిక అవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే బైపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థి యం. డి యాస్మిన్ తైక్వాండో క్రీడలో జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగిందని, జిల్లా మరియు జోనల్ స్థాయిలో ఉత్తమ క్రీడా ప్రతిభను కనబరిచి, జోనల్ మరియు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వి సరిత మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు అకాడమిక్స్ లతో పాటు గేమ్స్ లో కూడా నైపుణ్యం సాధించడం హర్షించదగ్గ విషయమని, ఇందుకోసం విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దిన పాఠశాల పీఈటి మోహన్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనీ తిరుపతిలను అభినందించారు. విద్యార్థులు సాధించిన మెడల్స్, సర్టిఫికెట్స్ ని వారికి అందజేస్తూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీఈటీలు మోహన్, తిరుపతిలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 'విశ్వంభర' టీజర్ విడుదలపై లేటెస్ట్ అప్డేట్..




మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రాన్ని బింబిసార సినిమాతో ప్రఖ్యాతి గాంచిన వసిష్ఠ మల్లిడి దర్శకత్వంలో చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. సోషియో-ఫాంటసీ థ్రిల్లర్ ట్రాక్ లో రానున్న ఈ చిత్రానికి 'విశ్వంబర' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఈ చిత్రంలో భారీ ఉంటుంది కాబట్టి, పని కోసం భారీ బడ్జెట్ కేటాయించబడింది. విశ్వంబర గ్రాఫిక్స్‌పై పలు టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు పనిచేస్తున్నాయి. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సినిమా టీజర్ దసరా కి విడుదల చేయటానికి మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. రానున్న రోజులలో ఈ విషయాన్ని మూవీ మేకర్స్ అధికారకంగా ప్రకటించనున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడిగా త్రిష కృష్ణన్ నటిస్తుంది. ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా, అశ్రిత వేముగంటి నందూరి మరియు కునాల్ కపూర్‌ల ఈ సినిమాలో కీలక పత్రాలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి అకాడమీ అవార్డ్-విజేత ఎం ఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. విశ్వంబర జనవరి 10, 2025న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. యువి క్రియేషన్స్ భారీ స్థాయిలోఈ చిత్రాన్ని నిర్మిస్తుంది.

## రాజన్న ఆలయంలో చిన్న బతుకమ్మకు రెండు రోజు ముందుగానే ప్రారంభమైన బొడ్డెమ్మ పండగలు..



**వేములవాడ, సెప్టెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
బుధవారం అమావాస్య ఉన్న నేపథ్యంలో మంగళవారం చేయాల్సిన బొడ్డెమ్మ పండగ సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఇష్టమైన రోజు కావడంతో బొడ్డెమ్మ పండుగను వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి సన్నిధిలో మహిళలు భక్తిశ్రద్ధలతో చేశారు. దీంతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణలో సంస్కృతి, సంప్రదాయాలు దాదాపు అన్ని ప్రకృతితో ముడిపడి ఉంటాయి. అలాంటివాటిలో బొడ్డెమ్మ పండుగ ఒకటి. బతుకమ్మ, బోనాల పండుగలు ఎంత విశిష్టమైనవో, బొడ్డెమ్మకు కూడా అంతే ప్రాధన్యత ఉందని మహిళ భక్తులు, అర్చకులు చెబుతున్నారు. అయితే దీనిని కూడా మహిళలే చేసుకుంటారు. బొడ్డె అంటే చిన్న అని అర్థం వస్తుందని, బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అనే అర్థంతో ఈ పండుగ జరుపుకొంటామని మహిళ, భక్తులు, వెల్లడించారు. బాలికలు, చిన్నారులు, మొదలుకొని మహిళలు దీనిని చేసుకుంటారు. ఇది కూడా మట్టి, ప్రకృతి తో, పూలతో సంబంధం ఉన్న పండుగే కాబట్టి.. ఇప్పటికే తెలంగాణలో బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభమైపోయాయి. ఆదివారం నుంచే మహిళలు బొడ్డెమ్మను చేస్తున్నారు.

# ప్రభుత్వం ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు



**-బోడుప్పల్ కార్పొరేషన్ బి ఆర్ స్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్**
**మేడిపల్లి, సెప్టెంబర్, 30 మన వార్త**
ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు అని బోడుప్పల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ అన్నారు. సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన మర్రి అంజి రెడ్డి పదవీ విరమణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొని అంజి రెడ్డి ని శాల్వాతో సన్మానించి గతంలో మర్రి అంజి రెడ్డి గ్రామ పంచాయతీ సెక్రటరీ గా అందించిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయి అని నేడు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ గా పదవీ విరమణ పొందుతున్న మర్రి అంజి రెడ్డి భవిష్యత్తు కూడా బాగుండాలని ఆ భగవంతుడుని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు పరిష్కారంలో జిల్లా లో జమ్మికుంట ప్రథమం..




**-సీఐ కి సిబ్బందికి సన్మానం.**
**జమ్మికుంట, సెప్టెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**
పెండింగ్ కేసులు లోకల్ అదాలత్ లో పరిష్కారం లో కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట ప్రథమంగా నిలిచింది. ఎసిపి హుజురాబాద్ డివిజన్ గత కొద్ది రోజులుగా జరిగిన లోక్ అదాలత్ లో కోర్టులో ఉన్న పెండింగ్ లోని కేసులు కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ 471 కేసులు కొట్టుడు పోవడంతో పట్టణ సీఐ వరగంటి రవి, ఎన్ మోహన్ హెచ్ సి, వి. శ్రీనివాస్ హెచ్ సి, బి మల్లయ్య పిసి, ఆర్ అశోక్ హెచ్ జి ఓ లను ఏసిపి శ్రీనివాస్ జీ సన్మానించారు.

## మల్కాజిగిరి జిల్లా పీసీ లీగల్ సెల్ అధ్యక్షునిగా బి అభిలాష్ ప్రభాకర్ ఎన్నిక...



**కంటోన్మెంట్, సెప్టెంబర్ 30(మన వార్త)**
హైదరాబాద్ సోమవారం రోజు జరిగిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీసీ లీగల్ సెల్ అధ్యక్షునిగా బి అభిలాష్ ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పొన్నం రవి గౌడ్ టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఇతర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 'విశ్వంభర' టీజర్ విడుదలపై లేటెస్ట్ అప్డేట్..




మెగాస్టార్ చిరంజీవి తన తదుపరి చిత్రాన్ని బింబిసార సినిమాతో ప్రఖ్యాతి గాంచిన వసిష్ఠ మల్లిడి దర్శకత్వంలో చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. సోషియో-ఫాంటసీ థ్రిల్లర్ ట్రాక్ లో రానున్న ఈ చిత్రానికి 'విశ్వంబర' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. ఈ చిత్రంలో భారీ ఉంటుంది కాబట్టి, పని కోసం భారీ బడ్జెట్ కేటాయించబడింది. విశ్వంబర గ్రాఫిక్స్‌పై పలు టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు పనిచేస్తున్నాయి. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ సినిమా టీజర్ దసరా కి విడుదల చేయటానికి మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఫిలిం సర్కిల్ లో వార్తలు వినిపిస్తున్నాయి. రానున్న రోజులలో ఈ విషయాన్ని మూవీ మేకర్స్ అధికారకంగా ప్రకటించనున్నారు. ఈ చిత్రంలో చిరంజీవికి జోడిగా త్రిష కృష్ణన్ నటిస్తుంది. ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, ఈషా చావ్లా, అశ్రిత వేముగంటి నందూరి మరియు కునాల్ కపూర్‌ల ఈ సినిమాలో కీలక పత్రాలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి అకాడమీ అవార్డ్-విజేత ఎం ఎం కీరవాణి సంగీతాన్ని అందిస్తున్నారు. విశ్వంబర జనవరి 10, 2025న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. యువి క్రియేషన్స్ భారీ స్థాయిలోఈ చిత్రాన్ని నిర్మిస్తుంది.